01ATP02F_01ATP02F.qxd 02-05-2023 PM 10:54 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 03 మే 2023 పేజీలు : 04


# ఇళ్ళు లేదనే వారు ఉండకూడదు

**-లే ఔట్లలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి**

**- ప్రత్యేక అధికారులతో తనిఖీలు చేయాలి**

**-స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్**



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్



హాజరైన వివిధ శాఖల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 02, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇళ్ళు లేదనే వారు ఒక్కరూ ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద నిరుపేదలకు మంజూరు చేసిన ఏ ఒక్క గృహం కూడా అసంపూర్తిగా నిలిచిపోకుండా ఇళ్ళ నిర్మాణాల విషయంలో ఎలాంటి సాకులకు తావివ్వద్దని రాష్ట్ర హౌసింగ్ చీఫ్ సెక్రెటరీ అజయ్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు క్రింద గృహ నిర్మాణాల ప్రగతిపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్య, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి తదితరులతో కలసి హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అజయ్‌జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 17,18,336 గృహాలు మంజూరు కాగా, శ్రీ సత్యసాయి జిఆల్లకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం (పిఎంఎవై వైఎస్ఆర్ అర్బన్) క్రింద 62,253 ఇళ్ళు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటివరకు 55,750 ఇళుఌ మాత్రమే రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, 52,711 ఇళ్ళు గ్రౌండ్ కాగా, 9,542 ఇళ్ళు ఇంకా మొదలు కాలేదన్నారు. బిలో బేస్మెంట్ స్థాయిలో 22,563 ఇళ్ళు నిర్మాణంలో ఉండగా, బేస్మెంట్ స్థాయిలో 15,759 ఇళ్ళు ఉన్నాయని, ఇళ్ళ నిర్మాణం పురోగతి తక్కువగా ఉందన్నారు. జిల్లాలో 1400 కోట్ల మేర హౌసింగ్‌లో పని జరుగుతోందని, ఇళ్ళనిర్మాణాల్లో హౌసింగ్ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు కూడా శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. కావా ల్సినంత డబ్బు, మెటీరియల్ అందుబాటులో ఉన్నా లేఔట్లలో మౌళిక వసతులు కల్పిన జరుగుతున్నా ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి ఎందుకు తక్కువగా ఉందని, ఎక్కువ ఇళ్ళు ఇంకా పునాదులు కూడా పడని పరిస్థితుల్లో ఉన్నాయని,క్షేత్ర స్థాయిలో పనిచేయని వారికి ఎలాంటి మినహాయింపు ఉండదని హెచ్చరించారు. ఇళ్ళనిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 లక్షలే కాకుండా రూ.35 వేల రుణసహాయం కూడా చేస్తోందని, రూ.2.15 లక్షలు ఇస్తున్నా ఇళ్ళనిర్మాణం వేగవంతం కాకపోవడానికి కారణాలను పరిశీలించుకోవాలని, ఇంటి స్థలం ఇచ్చామని ఇంటి నిర్మాణం చేపట్టాలని, అలా చేయని పక్షంలో వారి ఇంటిస్థలం రద్దు కావడంతో పాటుమరోమారి ఇంటి స్థలం మంజూరు కాదన్న విషయానికి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలనా న్నరు. పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చినవారికి సొంతింటి స్థలంలో ఏ నిర్మాణం చేపట్టకకున్నా ఇళ్ళు పూర్తి చేసుకున్నట్లు చెప్పి డబ్బులు డ్రా చేసుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో నాలుగు డివిజన్లు ఉండగా, ఒక్కోక్క డివిజన్‌కు ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి వారంలో ఒక రోజు లేఔట్లను తనిఖీ చేయాలని, ఇళ్ళ నిర్మాణ పురోగతిని పరిశీలించి ఇంజనీరింగ్ అసిసె ంట్లు, వార్డు అనిమిటీస్ సెక్రెటరీలు, విలేజ్ సెక్రెటరీలు, వాలంటీర్లతో మాట్లాడాలని నెలకు ఒకసారి సమావేశం నిర్వహించి ళ్ళ నిర్మాణం వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, సబ్ కలెక్టర్, డిఆర్‌ఓ, జిఆల్ల అధికారులు ఇళ్ళ నిర్మాణాలపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. జిల్లాలోని చిలమత్తూరు మండలానికి సంబంధించి 1271 ఇళ్ళు మంజూరు కాగా, ఇప్పటివరకు 542 ఇళ్ళు పూర్తి చేసి 85 శాతం పురోగతి సాధించి బాగా పని చేసిన ఎంపిడిఓ, హౌసింగ్ ఎఇలను స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అభినందించారు. ఓడిచెరువు మంలంలో 3,566 ఇళ్ళు మంజూరు కాగా, 10 శాతం మాత్రమే పురోగతి చూపించారని, పురోగతి చాలా తక్కువగా ఉందని, ఇది ఎంతమాత్రం తగదని, కదిరి అర్బన్‌లో కూడా తక్కువ పురోగతి ఉందని, వెంటనే మెరుగుపరుచుకోవాలన్నారు. జిల్లాలో 144 లే ఔట్లకుగాను 122టిలో విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 22 లౌఔట్లలో ఈ నెలాఖరులోపు విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేయాలన్నారు. జలజీవన్ మిషన్ క్రింద తాగునీటి సరఫరా పనులు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇకి సూచించారు.ఇళ్లనిర్మాణాలు పూర్తవుతున్న లే ఔట్లలో ప్రణాళిక ప్రకారం వెల్‌కం ఆర్చ్‌లు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఇని ఆదేశించారు. జిల్లాలో కదిరి, మడకశి, హిందూపురం పట్టణంలో హౌసింగ్ కాలనీల్లో పనితీరు చాలా వెనుకబడి ఉన్నారని, పురోగతి సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ, జిల్లాలో హౌసింగ్ నందు పురోగతి సాధించడానికి ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించి ఇళ్ళ నిర్మాణాల్లో వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తజిల్లా ఏర్పడిన అనంతరం హౌసింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టలేదని, శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. లేఔట్‌లలో వెల్‌కం ఆర్చ్‌ల నిర్మాణం మూడు నెలలో పూర్తి చేయాలని, ప్రతి వెయ్యి ఇళ్ళు ఉన్న లే ఔట్‌కు ప్రత్యేక అధికారికి నియమించడం జరుగుతుందన్నారు. నెలకు ఒకసారి డివిజన్‌లలో పర్యటించి పూర్తి స్థాయిలో ఇళ్ళు గ్రౌండ్ జరిగేలా, రెండు నెలల్లో పురోగతి చూపించేలా వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హౌసింగ్ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రెటరీకి జిల్లా కలెక్టర్ శాలువ కప్పి నంది విగ్రహాన్ని జా ్ఞపికగా అందించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, డిప్యూటీ కలెక్టర్లు మధులత, భవానీ శంకర్, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, డ్వామా పిడి రామాంజినేయులు, పబ్లిక్ హెల్త్ ఇఇ సతీష్‌రెడ్డి, ఎపిఎస్‌పి డిసిఎల్ ఎస్ఇ, హౌసింగ్ డిఇలు, ఎఇలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలను ఏర్పాటు చేయాలి

**మత్తు పదార్థాలపై స్కూల్స్, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, కార్యక్రమానికి హాజరైన జిల్లా స్థాయి అధికారులు

**అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో** మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వాడకాన్ని నివారించేందుకు మండల స్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీములను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్ ్స హాలులో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నివారణ (నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ పదార్థాలు, ఎన్డిపిఎస్)పై జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు రాకుండా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రతి పాఠశాలలు, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు ఎలా తయారు చేస్తారు, వాటిని వాడితే ఏం అవుతుంది అని దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా జిల్లాఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడైనా గంజాయి దొరికితే ఎక్కడి నుంచి తెస్తున్నారు. ఎవరికి సరఫరా చేస్తున్నారు, ఎవరు వాడుతున్నారు. లాంటి పూర్తి సమాచారం సేకరిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలు అరికట్టడంపై ప్రభుత్వ గైడ్లైన్స్‌ని పాటించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లోమద్దు పదార్థాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నా, డి అడిక్షన్ సెంటర్‌కు వెళ్లాలన్నా 14500టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్‌ఎస్పీ నాగేంద్రుడు, డిఎఫ్ఓ సందీప్ కృపాకర్, అనంతపురం, కళ్యాణదుర్గం ఆర్డిఓలు మధుసూధన్, నిశాంత్‌రెడ్డి, డీఈఓ సాయిరాం, డిఎంహెచ్ఓ వీరబ్బాయి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు విశ్వమోహన్‌రెడ్డి, కుష్బూ కొఠారి, అన్నదొరై, అబ్దుల్ రసూల్, మహమ్మద్ రఫీ, ఐసిడిఎస్‌పిడి శ్రీదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్, ఉద్యాన శాఖ అధికారి రఘునాథరెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆంజినేయులు, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ హనుమన్న, ఐబి ఇన్స్‌పెక్టర్ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రభుత్వంతోపాటు, మీ ప్రభుత్వ హయాంలో జరిగిన వాటి మీద కూడా విచారణ చేయించు

**- భూ అక్రమాల ఆరోపణలపై మాజీ మంత్రి పరిటాల సునీత సవాల్**



**అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నిసార్లు చెప్పిందే చెబుతావ్.. ప్రభుత్వం మీది.. అధికారులు మీ చేతుల్లో ఉన్నారు. బూ అక్రమాలు జరిగి ఉంటే విచారణ చేయించు అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి, కురుగుంట, రాచానపల్లి, సోములదొడ్డి ఇటుకలపల్లి, అక్కంపల్లి, కొడిమి పొలాల్లోని సర్వే నెంబర్లలో టిడిపి హయాంలో వేలాది మందికి ఫేక్ పట్టాలిచ్చారని ఆరోపిస్తున్నారు. ఇదే అంశం మీద త్వరితగతిన విజిలెన్స్ అధికారులతో విచారణ చేయించాలని జిల్లా కలెక్టర్‌ను కలసి ఫిర్యాదు చేశారు. సీఎం జగన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పుకుంటున్నారు. అయితే దీనిపై మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి వచ్చి ఫేక్ పట్టాలిచ్చామని బురద చల్లడం కాదని, ధైర్యం ఉంటే నిరూపించాలన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో వాస్తవంగా నకిలీ పట్టాలిచ్చి ఉంటే.. నాలుగేళ్లుగా ఏమి చేస్తున్నావని సునీత ప్రశ్నించారు. ఈ రోజు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఈమదే కదా.. విచారణ చేయించుకో ఎవరు వద్దన్నారని నిలదీశారు. ఇప్పుడు విజిలెన్స్ ఎంక్వైరీ కోరుతున్నావ్.. అవసరమైతే సీబిఐ చేత కూడా విచారణ చేయించుకో.. మేము కూడా సహకరిస్తామని సునీత స్పష్టం చేశారు. అధికారులకు సహకరించేందుకు మండలంలో ఉన్న మా కన్వీనర్లు కూడా వస్తారన్నారు. అది మానేసి ప్రతిసారి పరిటాల సునీత హయాంలో ఫేక్ పట్టాలిచ్చారంటూ ఆరోపణలు చేస్తూ బురద చల్లే పనిలో ఉన్నారన్నారు. టీడీపీ హయాంలో ఇచ్చిన పట్టాలు, అలాగే మీ ప్రభుత్వ హయాంలోని ఈ నాలుగేళ్లలో జరిగిన భూ అక్రమాలు, ఈ ప్రభుత్వం ఇచ్చినట్టుగా చెబుతున్న పట్టాల మీద కూడా విచారణ చేయించాలని సవాల్ విసిరారు.

## కుట్రలు, కుతంత్రాలతో అధికారంలోకి రావాలనుకోవడం అవివేకం

**- టీడీపీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు విశ్వసించరు - వైసీపీపాలనలోనే అనంతలో అభివృద్ధి**



స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మే 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలు చేసి అధికారంలోకి రావాలని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రయత్నాలు అవివేకమని వారు ఎన్నికుట్రలు చేసిన రాష్ట్ర ప్రజలు విస్వసించరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 14వ డివిజన్ పరిధిలో స్థానిక కార్పోరేటర్ అబుసాలెహాతో కలిసి గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ సమస్య అధికంగాఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తసీఉకురాగా త్వరలోనే డ్రైనేజీ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపించే దిశగా పనులు చేపడుతామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ, ప్రతి గడపకు అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వెస్ జగన్‌పాలన పట్ల అన్ని వర్గాలప్రజల పట్ల సంతోషం వ్యక్తం అవుతుంటే తమకు ఇంక రాజకీయ భవిష్యత్తు లేదన్న భయంతో టిడిపితోపాటు ప్రతిపక్షాలు రోజుకొక కుట్రకు తెర లేపుతున్నారన్నారు. ప్రతి పక్ష పార్టీలకు ప్రజా సంక్షేమం కంటే సిఎం కుర్చినే ముఖ్యమని ఆ పదవి కోసం రాష్ట్రంలో విద్వేశాలు లేపేలా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం సృషఙ్టంచి లబ్ది పొందాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అనంతపురం నగరంలో నాలుగేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. అంతేకాకుండా గతంలో ఎ న్నడూ లేని విధంగా నిధులను విడుదల చేయించి అభివృద్ధి పనులు చేస్తుంటే తమ అనుకూల మీడియా ద్వారా పనులు చేస్తే బిల్లులు రావని ప్రచారం చేస్తున్నారని, నగరంలో జరిగే ప్రతి అభివృద్ధి పనులు 100 శాతం పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వీసం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఆర్టీసి రీజనల్ చర్మన్ మాల్యవంతం మంజుళ, పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేగ్, భూమిరెడ్డి జాహ్నవి, శ్రీనివాసులు, గోవిందు, జెసిఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతా సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మన్న, బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, శ్రీదేవి, ఎగ్గుల శ్రీనివాసులు, మహిళా విభాగం నేతలు కృష్ణవేణి, భారతి, పలువురు కార్పోరేటర్లు పాల్గొన్నారు.

## రథం కూలిపోవడం, విరాళాల వివాదంపై దేవాదాయశాఖ ఆర్జేసీ విచారణ

**- రథం మరమ్మతుల సమయంలో సాంకేతిక సహకారం తీసుకోకపోవడం తప్పే**

**- భక్తులు ఇస్తున్న విరాళాల రసీదులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, డిపాజిట్ల పరిశీలన**

**- సమగ్ర విచారణ నివేదికను రాష్ట్ర కమీషనర్‌కు అందజేస్తున్నట్లు వెల్లడి**

**- 10న రథోత్సవం నిర్వహించడానికి ప్రత్యామ్నాయ రథం సిద్ధం చేశామని ప్రకటన**



కూలిపోయి ధ్వంసమైన రథాన్ని పరిశీలిస్తున్న దేవాదాయశాఖ ఆర్జేసీ సాగర్‌బాబు సిబ్బంది

**ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త** మరమ్మతుల సమయంలో రథం కుప్పకూలిపోవడం, తాము ఇస్తున్న విరాళాలు సది ్వనియోగం కావడంలేదని, రసీదులు ఇవ్వకుండా అధికారులు అక్రమాలను పాల్పడుతున్నారని దాతలు ఆందోళన చేసిన క్రమంలో మంగళవారం ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ సాగర్‌బాబు విచారణ నిర్వహించారు. ఉదయం జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు, డివిజినల్ ఇన్‌స్పెక్టర్ రామతులసి, వన్నూరుస్వామితో కలిసి ఆలయానికి చేరుకున్న ఆర్జేసీ ధ్వంసమైన రథాన్ని పరిశీలించిన అనంతరం కొండపైన శ్రీవారి దర్శించుకొని ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఆలయ ఈఓ విజయ్‌కుమార్‌ను విచారించారు. విచారణ ప్రారంభమైన గంట తరువాత డిప్యూటీ కమీషనర్ రాణా ప్రతాప్ ఆలయానికి చేరుకొని విచారణలో పాల్గొన్నారు. అనంతరం ఆర్జేసీ సాగర్‌బాబు విలేఖరులతో మాట్లాడుతూ రథం మరమ్మతులకు అనుమతి కోరుతూ ఈఓ తమకు లేఖ పంపారన్నారు. రథం ధ ్వంసం, విరాళాల్లో అక్రమాలు అన్ని అంశాలపైన విచారణ జరిపామని సమగ్ర నివేదికను రా ష్ట్ర కమీషనర్‌కు నేటి సాయంత్రమే (మంగళవారం) అందించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 10వ తేదీన రథోత్స వాన్ని నిర్వహించడానికి ప్రత్యామ్నాయ రథాన్ని సైతం సిద్ధం చేశారని ప్రకటించారు. వచ్చే ఏడాదికి కొత్త రథం సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. డీసీ రాణాప్రతాప్ మాట్లాడుతూ రథం మరమ్మతుల సమయంలో అనుభజ్ఞులు, సాంకేతిక సహాయం తీసుకోకపోవడం తప్పేనన్నారు. విరాళాల వివాదం విషయంలో రసీదు పుస్తకాలు, బ్యాంకు స్టేట్‌మెంట్లు పరిశీలించడం జరుగుతోందన్నారు. ఇదిలా ఉండగా

మిగతా 2లో...

## జడ్పి చైర్మన్‌తో విభేదాలు లేవు

**- దీర్ఘకాలిక సెలవుపై వెళ్లలేదు**

**- అనారోగ్య కారణాలతోనే సెలవులో ఉన్నా..**

**- జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి**

**అనంతపురం సిటీ, మే 2 ప్రభాతవార్త** జడ్పి చైర్మన్‌తో ఎటువంటి విబేధాలు లేవని, అనారోగ్య కారణాల వల్లే సెలవుల్లో ఉన్నానని, దీర్ఘకాలిక సెలవులపై వెళ్లలేదని జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జడ్పి చైర్మన్‌తో వివాదంతో దీర్ఘకాలిక సెలవుపై తాను వెళ్లినట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవం అన్నారు. రెండేళ్ల తనపదవి కాలంలో జడ్పి చైర్మన్ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. సమన్వయంతోనే పాలక వర్గంతో పని చేస్తున్నామని ఇప్పటి వరకు ఎలాంటి సమస్య జడ్పి చైర్మన్ నుంచి పాలక వర్గం నుంచి కానీ తలెత్తిన పరిస్థితి లేదన్నారు. కేవలం అనారోగ్య కారణాల వల్ల సెలవు పెట్టానని దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లినట్లు చేస్తున్న ప్రచారం వాస్తవం కాదన్నారు.

## బాగేపల్లిలో పురం కాంగ్రెస్ నాయకులు ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బాలాజీమనోహర్

**హిందూపురం టౌన్, మే 2 ప్రభాతవార్త**

కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బాగేపల్లి నియోజకవర్గంలో హిందూపురం కాంగ్రెస్ నాయకులు బాలాజీమనోహర్ తదితరులు ప్రచారాన్ని నిర్వహించారు. బాగేపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుబ్బారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, అమానుల్లా, జమీల్ పాల్గొన్నారు.

## 4 నుండి మహాలక్ష్మి,చాముండేశ్వరి ఉతప్పల జలధి ఉత్సవాలు

**అమరాపురం,మే 2,ప్రభాతవార్త**



గ్రామదేవతల ఉత్సమూర్తుల దృశ్యం

మండల పరిధిలో బసవనపల్లి గ్రామమునందు ఈ నెల 4నుండి 7వ తెది వరకు శ్రీమహాలక్ష్మి, చాముండేశ్వరి మరియు ఉతప్పల జలధి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ యజమానులు రంగదామప్ప, చామరాజు, తిక్కరంగప్ప, రంగస్వాములు మరియు ఆలయ కమీటి అధ్యక్షులు రంగారెడ్డి, ఉపాధ్యాక్షులు మల్లికార్జున గౌడ, కార్యధర్శి కాజశేకర్, కజాంస్సి నారాయనప్పలు తెలిపారు. 4న ఆలయ సుద్ధీకరణ మరియు వారమ్మ దేవతను ఉరేగింపు, 5న మహాలక్ష్మి, వారమ్మ మరియు ఉతప్ప సాముల జలధి ఉత్సవాలు మరియు వెండి రథోత్సం ద్వార ఉరేగింపు. 6న ఉతప్ప స్వామికి హారతి ఉత్సవాలు, 7న ఉతప్ప స్వామికి పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమునకు ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిదులు పాల్గోంటున్నట్లు భక్తాదులు హాజరు కావాలని వారు కోరారు.

మొదటిపేజీ తరువాయి....

## రథం కూలిపోవడం, విరాళాల వివాదంపై దేవాదాయశాఖ ఆర్జేసీ విచారణ



విచారణ నిర్వహిస్తున్న దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమీషనర్ సాగర్‌బాబు. చిత్రంలో డిప్యూటీ కమీషనర్ రాణాప్రతాప్, జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు ఉన్నారు

ఆర్జేసీ డిప్యూటీ కమీషనర్ చేపట్టిన విచారణ తూతూమంత్రంగా జరుగడంపై భక్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. విచారణ అధికారులు కేవలం అలయ అధికారుల వాగ్మూలాన్నే నమోదు చేసుకున్నారుగాని రథం కూలిపోవడంపై ఇటు భక్తులుగాని, ఇటు విరాళాలు దిగమింగుతున్నారని



మీడియాతో మాట్లాడుతున్న రీజినల్ జాయింట్ కమీషనర్ సాగర్‌బాబు

ఆందోళన చేసిన దాతలను రప్పించి వారి వాగ్మూలాలను నమోదు చేయకపోవడం సరైంది కాదని పలువురు భక్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద అంశాలను దేవాదాయశాఖ సీరియస్‌గా పరిగణించక పోవడం భక్తులు, దాతలను అవమానించడమే అవుతుందని అంటున్నారు. విచారణ సందర్భంగా ఉరవకొండ సీఐ వి.హరినాథ్ నేతృత్వంలో పోలీసు సిబ్బందిని మోహరించడంతో విచారణ అధికారుల ముందు తమ వాదన వినిపించడానికి తమకు అవకాశం లేకుండా పోయిందని పలువురు భక్తులు వాపోయా రు. ఇదిలా ఉండగా ఆయానికి తీసుకొచ్చిన తయారు చేసి సిద్దంగా ఉంచిన రథం విషయంలోనూ ఉదయం వివాదం నడిచింది. తమకు తెలియకుండా మా అనుమతులు తీసుకోకుండా ఆలయ అధికారులు రథాన్ని ఇక్కడికి తీసుకొచ్చారని తాము తిరిగి తీసుకెళతామంటూ తయారీదారులు ట్రాక్టర్‌తోసహా ఆలయానికి చేరుకోగా వారితో అధికారులు జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. 10న రథోత్సవం నిర్వహణకు తాము ఇష్టపూర్వకంగానే కర్నాటకు చెందిన ఒక దేవాలయం కోసం తయారు చేసిన రథాన్ని ఇస్తున్నామని తయారీదారు ఉరవకొండకు చెందిన తిప్పయ్య అచారి చెప్పడం విశేషం.

10న రథోత్సవం నిర్వహించడానికి తీసుకొచ్చిన రథం



## చోరీ కేసులో బైకు స్వాధీనం

**చిలమత్తూరు, మే 2 ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న బైకును చూపుతున్న ఎస్ఐ

గత నెల 28న చిలమత్తూరు లోని నార్ సూపర్‌మార్కెట్‌లో చోరీ జరిగిన సంఘటనకు సంబంధించి 10 వేల రూపాయలను రికవరీ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 28న నార్ సూపర్ మార్కెట్ షట్టర్ తాళాలను పగలగొట్టి షాపులోకి ప్రవేశించి 35 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ చోరీ జరిగింది. షాపు యజమాని అశోక్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా మంగళవారం ముగ్గురు అనుమానితులు కొడికొండ చెక్‌పోస్టు గంగోత్రి హోటల్ సమీపంలో వున్నారన్న సమాచారం మేరకు అక్కడికి వెళ్లి వారిని విచారించగా వారి పేర్లు షేక్‌తాహిర్ (16), వినయతుల్లా (17), షేక్‌బాబాఫకృద్దీన్ (16)గా ఒప్పుకున్నారన్నారు. ముగ్గురిది హిందూపురం పట్టణం అని తెలిపారన్నారు. చెడు వ్యసనాలకు బానిసై ఈ దొంగతనం చేసినట్లు బాలనేరస్తులు ఒప్పుకున్నారన్నారు. చోరీ చేసిన మొత్తం 35 వేల రూపాయలలో 25 వేల రూపాయలు ముగ్గురం సొంత అవసరాలకు వాడుకున్నామని తెలిపారన్నారు. వారి వద్ద మిగిలిన పది వేల రూపాయలతో పాటు చోరీకి ఉపయోగించిన బైకును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. బాల నేరస్తులపై తగిన చర్యలు తీసుకోవాలని అనంతపురంలో గల జువైనల్ జస్టిస్ బోర్డు జడ్జి ఎదుట అప్రహెన్షన్ రిపోర్టు ద్వారా హాజరుపర్చడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## బసవజయంతి వేడుకలకు విరాళం

**లేపాక్షి, మే 2 ప్రభాతవార్త**



విరాళం అందచేస్తున్న మాజీమార్కెట్ యార్డుచైర్మన్ కొండూరు మల్లికార్జున

ఈ నెల 4వతేదీన జరుగు బసవజయంతి వేడుకలకు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, వీరశైవ ముఖ్యసలహాదారుడు కొండూరు మల్లికార్జున 10,116 రూపాయలను విరాళంగా శైవసంఘం సభ్యులకు మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవులు అందరూ కలిసికట్టుగా ఉంటూ బసవేశ్వరుడు అడుగు జాడల్లో నడవాలని ప్రజలలో కలిసి మెలిసి బసవేశ్వరుడు చెప్పినటు వంటి మంచిని మాత్రమే గ్రహించి కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి కొనసాగాలని అలాగే గురువారం లేపాక్షిలో జరుగు శ్రీబసవ జయంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి వీరశైవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ధర్మవరం సూరి ఆర్థిక సాయం

**మడకశిర, మే 2 ప్రభాతవార్త**



పార్వతమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న సూరి

మడకశిర పట్టణంలోని పాత దళితవాడకు చెందిన పార్వతమ్మ (40) గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. మృతురాలికి ఒక అబ్బాయి, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సమాజసేవకుడు బి.సూర్యప్రకాష్ మృతిరాలి ఇంటివద్దకు చేరుకొని, ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి పిల్లలకు ఓదార్చి, తనవంతు సాయంగా రూ.5000 అందించారు. భవిష్యత్తులో కూడా సహాయపడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.బాబన్న. ఎస్.రమేష్, హనుమంతరాయుప్ప, అంజనప్ప, నారాయణప్ప తదితరులు ఉన్నారు.

## న్యాయంకై కోర్టును ఆశ్రయించిన బాధితులు



కోర్టును ఆశ్రయించిన సిద్ధార్థనగర్‌కాలనీవాసులు

**గుత్తి, మే 2 ప్రభాతవార్త**

దశాబ్దాల తరబడి నివాసం వుంటూ ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నప్పటికి తప్పు రిజిస్ట్రేషన్ కారణంగా తమకు, తమ కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని నిలువనీడ లేకుండా పోతామని ఆక్రోశిస్తూ న్యాయం చేయాలంటూ మంగళవారం సిద్ధార్థనగర్‌కాలనీవాసులు స్థానిక అదనపు జిల్లా కోర్డును ఆశ్రయించారు. వివరాలు ఇలా వున్నాయి. గుంతకల్లు పట్టణంలోని కొనకొండ్ల విరక్తిమఠం సర్వేనెంబర్ 283, 284 నెంబర్లలోని 9.71 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 30 సంవత్సరాల నుండి 150కిపైగా కుటుంబాలు నివాసం వుంటున్నారు. ఈ మేరకు ఇంటి పన్ను రూపేనా ఆస్తిపన్ను, నీటి కొళాయిపన్నులను మున్సిపాలిటీకి చెల్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసచౌదరి అనే వ్యక్తి సదరు మఠం పూజారులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని నిబంధనలకు విరుద్ధంగా తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఏపి దళిత మహాసభ నాయకులు భగవంతయ్య, డేనియల్, యుగంధర్, శ్రీరాములు ఆరోపించారు. రెవెన్యూశాఖ తమకు అనుకూలంగా ఉన్నప్పటికి సదరు వ్యక్తి తమ కుటుంబాలకు నిలువనీడ లేకుండా చేసేందుకు కుటిలపన్నాగాలు పన్నుతున్నాడని వారు ఆరోపించారు. ఈ మేరకు తమకు న్యాయం చేయాలని వందకు పైగా కుటుంబాలు కోర్టు ముందు శరణుజొచ్చాయి.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలు



శివ పార్వతుల విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, మే 2 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో ఎర్రగుడి గ్రామంలో మంగళవారం ఘనంగా శివ పార్వతి కళ్యాణ మహోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మంగళవారం గంగపూజ, ధ్వజారోహణ, గణపతిపూజ, కుంకుమార్చన, కళిశస్థాపన, ఉత్సవ విగ్రహాలకు ఏకరుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. భక్తాదులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆసుపత్రులలో జననం సురక్షితమైనది

**- జిల్లా వైద్యాధికారి డ్టార్ క్రిష్ణారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ క్రిష్ణారెడ్డి

**బత్తలపల్లి, మే 2 ప్రభాతవార్త**

ప్రతి గర్బవతి ఆసుపత్రులలో జననాలు జరిగేలా ఆశావర్కర్లు అవగాహన కల్పించాలని, ఆసుపత్రులలో జననం తల్లిబిడ్డకు సురక్షితమైనదని తెలియజేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ క్రిష్ణారెడ్డి ఆశావర్కర్లకు ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరుగుతున్న ఆశా డే సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆశా వర్కర్లకు పలు సూచనలు సలహాలు అందజేశారు. గర్బవతులు ఆసుపత్రులలో ప్రసవించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఆశా ప్రసవాంతరం బాలింతల ఇళ్లకు వెళ్లి తల్లి, బిడ్డకు అందించ వలసిన సేవలను,. హెచ్‌బివైసి ద్వారా 5సంవత్సరాల వరకు పిల్లలకు అందించ వలసిన సేవలను వివరించారు. ఫ్యామిలి ఫిజీషన్ ప్రోగ్రాంలో ఆశా వర్కర్ల విధులు, కిల్కారి మొబైల్ అకాడమి ద్వారా గర్బవతులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సలహాల్ని అప్‌డేట్ చేయడం గురించి, ఆశాలు పనికి తగిన పారితోషకం, లక్ష్యాలను చేరుకోకపోవడం వలన పారితోషక ప్రోత్సాహకాన్ని నిలుపుదల చేయడం లాంటివి వివరించారు. గ్రామాలలో ప్రతి శుక్రవారం పర్యటించి ఫ్రైడే నిర్వహణ చేపట్టడం, కీటక జనిత డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధుల్ని అరికట్టాలని సూచించారు. గ్రామ ఆరోగ్య, పారిశుధ్య, పోషకాహార కమిటీల సమావేశలో తీసుకునే నిర్ణయాలను ఎంతమేర అమలు చేస్తున్నారో సమీక్షించారు. గ్రామస్థాయిలో ఆశాలు నిర్వహించే



రికార్డులు తనిఖీ చేస్తున్న దృశ్యం

అన్ని రికార్డులు అప్‌డేట్‌గా వుండాలని ఆదేశించారు. ఆశాల ఫిర్యాదుల్ని ఆశా ఫెసిలిటేటర్ సకాలంలో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ సెల్వియా, జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయ ఇంచార్జ్ మిడియా అధికారి బాబా ఫకృద్దీన్, ఏఎస్ఓ సూర్యనారాయణ, పిహెచ్‌సి వైద్యాధికారి గంగిరెడ్డి, పర్యవేక్షక సిబ్బంది వేమారెడ్డి, నారమ్మ, గౌరమ్మ, ఎంఎల్‌హెచ్‌పి, ఎంపిహెచ్‌పి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ అపోహలపై వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు

**-ఏరియా టీం లీడర్ ఎల్లప్ప**



సమావేశంలో మాట్లాడుతున్న ఏరియా టీం లీడర్ ఎల్లప్ప

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), మే 02, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పినటువంటి ఆరోగ్యశ్రీ సేవలపై ప్రజలకు ఆరోగ్య సిబ్బందిలో కొంత మందికి ఉన్న అపోహలను తొలగించేందుకు మంగళవారం కొత్తచెరువు ఆరోగ్య కేంద్రంలో డివిజన్ కో ఆర్డినేటర్ టీం లీడర్ ఎల్లప్ప అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా కొత్తచెరువు మండల పరిధిలోని ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్యఆరోగ్య సంబంధిత శాఖ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో గల ఆరోగ్య శ్రీపై ఉన్న అపోహలను తొలగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి ఆరోగ్య శ్రీ సేవల గురించి అవగాహన కల్పించాలని అపోహలను తొలగించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే కాకుండా ప్రైవేటు వైద్యశాలల్లో సైతం దీర్ఘకాలిక, అధిక భారమైన క్యాన్సర్, కార్డిక్, న్యూరాలజి, యూరాలజి సేవలు కూడా దీంతో పాటు దాదాపు 817 రోగాలకు ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్యాన్ని అందిస్తోందని, వీటిపై ఉన్న అపోహలను ప్రజలకు తెలియపరచాలని వారు సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, ప్రభుత్వ వైద్యశాలల్లో డెలవరీ చేయించుకున్నట్లు అయితే ఆరోగ్య పథకం క్రింద వారి ఖతాలకు రూ.5లను, సిజేరియన్‌కు సంబంధించిన వారికి రూ.30 నుండి రూ.35 వేల రూపాయల వరకు చెల్లించే డబ్బు చేరదన్న అపోహతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళేటువంటి గర్భిణీలకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రైవేటు ఆసుపత్రులలోనే కాకుండా కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందిస్తున్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా వారికి రావాల్సిన వ్యయం వారి అందజేయడం జరుగుతుందని, ఈ అపోహలను ప్రజల దాకా తీసుకెళ్ళి అవగాహన కల్పించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన రాష్ట్రంలోనే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయదలచుకున్న ఆరోగ్యశ్రీ వర్తించువారికి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ప్రతి కార్పోరేట్ ఆసుపత్రులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ వైద్య సిబ్బంది, సంబంధిత గృహాలలో దీర్ఘకాలిక రోగులు ఎవరైనా ఉన్నా అసంపూర్తిగా చికిత్స చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న వారు ఎవరైనా ఉన్నా వారికి ఆరోగ్యశ్రీ సేవలను తెలియపరుస్తూ సమాచారాన్ని ఆరోగ్య మిత్రలకు అందజేయాలన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకువస్తే దానిని ఉన్నతాధికారులకు తెలియపరచి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు సిహెచ్‌సి డాక్టర్ రాధ, పిహెచ్‌సి కమ్యునిటీ కో ఆర్డినేటర్, ఆశావర్కర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మండలంలో పిహెచ్‌సి లేక ఇబ్బంది పడుతున్న వైద్యసిబ్బంది, గ్రామీణ ప్రజలు కొత్తచెరువు మండల వ్యాప్తంగా గతంలో మండల కేంద్రమైన కొత్తచెరువు పిహెచ్‌సిగా ఉండేదని, గత రెండేళ్ళ క్రితం కొత్తచెరువు పిహెచ్‌సిని సిహెచ్‌సిగా మార్చడంతో బైరాపురంకు పిహెచ్‌సి కేటాయించి దానిని రద్దు చేయడంతో కొత్తచెరువు పిహెచ్‌సికి సంబంధించిన వైద్య ఆరోగ్య సిబ్బంది మొత్తం బుక్కపట్నం పిహెచ్‌సికి అనుసంధానం చేయడంతో హాజరు పట్టిక బుక్కపట్నం, విధినిర్వహణ కొత్తచెరువు మండలంలో చేయడానికి ఇబ్బందులు పడుతున్నామని, పిహెచ్‌సి సిబ్బంది వాపోతున్నారు. గతంలో మాదిరిగానే కొత్తచెరువు పిహెచ్‌సి రద్దు అయిన పక్షంలో బైరాపురం లేదా తలమర్ల ఏ గ్రామంలో పిహెచ్‌సిని ఏర్పాటు చేసినా తమ విధినిర్వహణలో ఎటువంటి ఆటంకం కలగకుండా సక్రమంగా విధులు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని, ప్రజలకు అందించాల్సినటువంటి వైద్య సేవలను సకాలంలో అందించగలమని వైద్యసిబ్బంది పేర్కొనా న్నరు.

## ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా



రాజీనామా పత్రాన్ని సహాయ కమీషనర్ అందజేస్తున్న చైర్‌పర్సన్ లింగం నిర్మల

**ధర్మవరం టౌన్, మే 2 ప్రభాతవార్త**

ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల తన పదవికి రాజీనామా చేశారు. మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ముగిసిన తరువాత ఆమె మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ మధుసూధనరెడ్డికి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. వ్యక్తిగత కారణాలవల్ల తాను పదవికి రాజీనామా చేస్తున్నానని, తమపై ఎవరి వత్తిడిలేదని ఆమె తెలిపారు. కాగా మున్సిపల్ ఎన్నికలకు ముందు కుదిరిన ఒప్పందంలో భాగంగా రెండు సంవత్సరాల పదవీ కాలం ముగిసిన తరువాత నిర్మల రాజీనామా చేసినట్లు తెలిసింది. బిసి మహిళకు కేటాయించిన ఈ పదవిని తిరిగి మరొక చేనేత వర్గానికి చెందిన మహిళకు ఇవ్వనున్నట్లు సమాచారం. నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి 6వ వార్డు కౌన్సిలర్ కాచర్ల లక్ష్మి పేరు బలంగా వినిపిస్తోంది.

## అభివృద్ధిని గమనించండి, మరోసారి ఓటేయ్యండి

**- ఏపి కురుబ కార్పొరేసన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్**



ప్రజలతో వివరాలు తెలుసుకుంటున్న కోటి సూర్యప్రకాష్‌బాబు

**బత్తలపల్లి, మే 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని గమనించి మరోసారి ఓటేయ్యాలని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు ప్రజలను కోరారు. మంగళవారం మండలకేంద్రంలోని కోటి కాలని, గోవింద్‌చౌదరి బిల్డింగ్ ఏరియా, పాత ఆసుపత్రి వెనుక, వినాయక నగర్, నీళ్లట్యాంక్ సమీపంలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఏరియాలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వంలో మేలు జరిగిందా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మేలు జరిగిందని భావిస్తే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఎంఎల్ఏగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ఓటు వేసి గెలిపించాలన్నారు. ఇంటి యజమాని అనుమతితో ఇంటి తలుపులకు స్టిక్కర్లు, ఫోన్ నెంబరు స్టిక్కరు అంటించారు. అనంతరం మొబైల్ నెంబరుకు వారి ద్వారా మిస్డ్‌కాల్‌ను ఇప్పించారు. ఈ కార్యక్రమంలో గృహసారదులు, సచివాలయ కన్వీనర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## డబ్బు, అక్రమ సంబందమే హత్యకు కారణం

**- ముద్దాయిలు అరెస్టు రిమాండుకు తరలింపు**

**బత్తలపల్లి మే 2 ప్రభాతవార్త**

ఇంటిస్థలము అమ్మగా వచ్చిన డబ్బులు, మృతుడి భార్యతో వున్న అక్రమ సంబందము కారణంగానే అనంతపురం పట్టణం బుడ్డప్పనగర్‌కు చెందిన షేక్ బాబా ఫకృద్దీన్‌ను హత్య చేశారని సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు. మంళవారం ఆయన విలేకర్లతో మాట్టాడుతూ మాట్లాడుతూ ఏప్రిల్ 15వ తేదీన మండలంలోని యర్రాయిపల్లి సమీపాన గల హెచ్ఎల్‌సి కాలువ పక్కన వున్న పొలంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం కాగా మరుసటి రోజున మృతుడు బుడ్డప్ప నగర్ వాసిగా గుర్తించామన్నారు. అప్పటి నుండి హత్యకు గల కారణాలు, హత్య చేసిన వారి గురించి విచారించామన్నారు. ఆ క్రమంలోనే తలపుల ఎగువపేటకు చెందిన షేక్ బాబ్జాన్‌ను మే 1న వరదాపురం క్రాస్ వద్ద అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. మృతుడు బాబా పకృద్దీన్‌కు కదిరి పట్టణానికి చెందిన షేక్ కట్టుబడి తాజున్నీతో వివాహం జరిగిందన్నారు. వీరికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు వున్నారు. మృతుడు లైటింగ్ డెకరేసన్ చేసుకుంటూ జీవిస్తున్నారు. అయితే అతిగా మధ్యం సేవించి ఎక్కడపడితే అక్కడ పడిపోయే వాడన్నారు. బుడ్డప్పగనర్‌లో వున్న ఇంటిస్థలాన్ని అమ్మగా వచ్చిన డబ్బును ఇంటిలో ఇవ్వకుండా తాగుతూ వుండేవాడన్నారు. మృతుడి భార్య తాజున్నికి తలపులకు చెందిన బాబ్జాన్‌తో వివాహేతర సంబందము వుండేదని, హతుడు అమ్మిన డబ్బు కుమార్తె పెళ్లికి ఇవ్వాలని భార్య అడిగినా ఇవ్వకుండా వుండడంతో ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని భార్య, ప్రియుడు పథకం రచించారన్నారు. ఏప్రిల్ 15న బాబ్జాన్ తన బొలెరో వాహనంలో హతుడికి మధ్యం తాపించి యర్రాయిపల్లి వద్దకు తీసుకువచ్చి మద్యం మత్తులో వున్న హతుడి తలపై జాకీ రాడ్‌తో కొట్టి రక్త గాయాలు చేశాడన్నారు. దీంతో బాబా ఫకృద్దీన్ తెల్లవారే సరిగి మృతిచెందాడన్నారు. ముద్దాయి బాబ్జాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హతుడి భార్య తాజున్నీని మంగళవారం కదిరిలోని ఆమె ఇంటివద్ద అరెస్టు చేశామన్నారు. హత్యకు డబ్బులతో పాటు అక్రమసంబందమే కారణంగా కేసు కట్టి కోర్టులో హాజరు పరచగా ముద్దాయిలు రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

## టీడీపీ కార్యకర్తలకు ఉమా మహేశ్వరనాయుడు పరామర్శ



టీడీపీ కార్యకర్తను పరామర్శిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, మే 2 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, కళ్యాణదుర్గం మండలం తూర్పు కోడిపల్లి గ్రామం తేదేపా నాయకులు లక్ష్మన్న కుమారుడు శివ కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను టీడీపీ కళ్యాణదుర్గం ఇన్‌చార్జ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టీడీపీ నేతలు ఉన్నారు.

## నేడు సర్వ సభ్య సమావేశం

**కొత్తచెరువు, మే 02, ప్రభాతవార్త**

కొత్తచెరువు సర్వ సభ్య సమావేశంను మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షురాలు గాయత్రి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ పోలయ్యలు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభమౌతుందని, మండలంలోని జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు.

## సెలవుపై డిఇ, ఇన్‌చార్జ్‌గా ఎఇ

**గుత్తి, మే 2 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీ డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఇంతియాజ్‌అలి తన వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లారు. ఆయన దాదాపు నెల రోజుల పాటు సెలవు పెట్టినట్లు తెలుస్తోంది. ఆయన స్థానంలో ఇన్‌చార్జ్‌గా మున్సిపల్ ఎఇ శరత్‌చంద్రను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అదనపు బాధ్యతలు తీసుకునేందుకు ఎఇ ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది.

# అమరజీవి దాచూరి రామిరెడ్డి ఉద్యమ స్ఫూర్తి, ఆశయాలను సాధిస్తాం
## - యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప

అనంతపురం న్యూటౌన్, మే 2 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కార్యాలయంలో అమరజీవి దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా అధ్యక్షులు లింగమయ్య అధ్యక్షతన జరిగింది. యూటిఎఫ్ ఉద్యమ వ్యవస్థాపక నిర్మాత, ఎస్‌టిఎఫ్‌ఐ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పూర్వ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, దాచూరిరామిరెడ్డి చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రోజు ఉపాధ్యాయులు సమాజంలో తలెత్తుకుని బ్రతుకుతున్నారంటే ఆయన పోరాట స్ఫూర్తి, కార్యదక్షత వలన జరిగినది అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి.గోవిందరాజులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తితోపాటు వైద్య వృత్తి కూడా నేర్చుకుని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. నాడు ఫ్యాప్టోను స్థాపించి ఐక్య పోరాటాలు, ఉద్యమాలు నిర్మించి విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, అధ్యక్షులు లింగమయ్య ప్రధాన కార్యదర్శి వి.గోవిందరాజులు, గౌరవ అధ్యక్షులు రమణయ్య, సీనియర్ నాయకులు జీలాన్, గంగాధర, శేషప్ప, గౌస్ తదితరులు పాల్గొన్నారు.


జోహార్లు తెలుపుతున్న యూటిఎఫ్ నేతలు

## టిడిపి కార్యకర్తకు ఆర్థిక సహాయం


కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మే 02 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త వెంకటేష్‌కు గత నెలలో యాక్సిడెంట్ అయి ఇంటీ వద్ద ఆనా రోగ్యంతో బాధ పడుతున్న విషయం మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్‌లకు తెలియడంతో వెంకటేష్‌ను పరామర్శించాలని మండల కన్వీనర్ జింకా సూర్య నారాయణ,ప్రధాన కార్యదర్శి పాములాయి రఘు,స్థానిక నాయకులకు ఆదేశించడంతో వారి ఆదేశాల మేరకు మంగళవారం ఆనారోగ్యంతో బాధపడు తున్న వెంకటేష్‌ను పరామర్శించి చికిత్స ఖర్చులను రూ.5వేలు ఆర్థిక సహాయంను అందజేశారు.అదే విధంగా యూనిట్ ఇంచార్జ్ ధర్మేంద్ర తల్లి ఇటీవల మరణించడంతో ధర్మేంద్ర కుటుంబాని పరామర్శించి ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయంను అందజేశారు. అనంతరం వారు గ్రామంలో యూనిట్ ఇంచార్జ్‌లతో కలసి టెలిగ్రామ్ యాప్‌లో నాయకులనుచేర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు సుధాకర్, లక్ష్మినారాయణ, నారాయణస్వామి, రామాంజినేయులు, విజయ్ కుమార్, గోపాల్, శివ, మధు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన 13వ సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్


గోవా సీఎంకు అభివాదం చేస్తున్న సీ.ఈ.ఒ వెంకటేశులు


సీ.ఈ.ఒ. వెంకటేశులను అభినందించిన గోవా ముఖ్యమంత్రి

ఎస్కేయూ,మే 2 ప్రభాతవార్త: సాఫ్ట్ బాల్ క్రీడ అధివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సి.ఈ.ఒ. వెంకటేశులును గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సామాన్ ప్రత్యేకంగా అభినందించారు. గోవా రాష్ట్రం పనాజి జిల్లాలో 13వ సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి ఫెడరేషన్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది.ముఖ్య అతిధిగా విచ్చేసిన ముఖ్యమంత్రి ప్రమోద్ సామాన్ మాట్లాడుతూ..అక్టోబర్ నెలలో గోవా రాష్ట్రంలో 37వ నేషనల్ గేమ్స్ టోర్నమెంట్ నిర్వహిస్తామని,అందులో సాఫ్ట్ బాల్ గేమ్స్ కూడ ఇక్కడే నిర్వహిస్తామన్నారు.అనంతరం అన్ని రాష్ట్రాల క్రీడకారులను ఆయన పరిచయం చేసుకున్నారు.37వ నేషనల్ గేమ్స్ టోర్నిలో సాఫ్ట్ బాల్ క్రీడకు ప్రత్యేక స్థానం ఇవ్వడం పట్ల సీ.ఈ.ఒ వెంకటేశులు గోవా ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## దూరవిద్య డిగ్రీ ఫలితాలు విడుదల

ఎస్కేయూ,
మే 2,ప్రభాతవార్త: దూరవిద్య డిగ్రీ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాలు, పీజీ రెండవ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాలను వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి తన చాంబర్లో విడుదల చేశారు.


ఫలితాలను విడుదల చేస్తున్న దృశ్యం

# అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
## - అభ్యాసక సహాయ సేవా విభాగం - బిఇడి ఎంట్రన్స్ దరఖాస్తు గడువు మే 16 - డైరెక్టర్ డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి

అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో
అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో బిఇడి, బిఇడి (స్పెషల్ ఎడ్యుకేషన్)లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షలకు హాజరయ్యేందుకు మే నెల 16వ తేదిలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపాలని ఆ యూనివర్సిటీ అభ్యాసక సహాయ సేవా విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి (ఎల్వీకె) తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరానికి సంబంధించి న అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష జూన్ ఆరో తేదిన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి, ఆన్‌లైన్ ద్వారా యూనివర్సిటీ పోర్టల్‌లో దరఖాస్తు పంపాలని సూచించారు. అభ్యర్థులు రూ.1000, ఎస్సి, ఎస్టీ దివ్యాంగు అభ్యర్థులు రూ. 750 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు పంపాలని తెలిపారు.
అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినంత మాత్రాన దరఖాస్తు చేసినట్లు కాదని గుర్తించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత ఆన్‌లైన్‌లో ఫోటోతోపాటు అన్ని వివరాలు నింపి సబ్మిట్ చేస్తేనే దరఖాస్తు చేసినట్లు అవుతుందని వివరించారు. అభ్యర్థులు యూనివర్సిటీ పోర్టల్‌లో పొందుపరిచిన సూచనలు పరిశీలించి ఎలాంటి దోషాలు, తప్పులు లేకుండా దరఖాస్తు పంపాలని కోరారు. 2002 జులై లోపు తగిన అర్హతలు ఉన్నవారు మాత్రమే దరఖాస్తు పంపాలని కోరారు. బిఇడిలో అయిదు వందలు, బిఇడి (ప్రత్యేక ప్రోగ్రాం)లో అయిదు వందల సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రిజిస్ట్రేషన్లను పాటిస్తూ మెరిట్ ప్రకారం సీట్లు భర్తీ చేస్తామని వివరించారు.
**బిఇడిలో ప్రవేశం కోసం..** టీచరుగా పని చేస్తూ, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఇ) గుర్తింపు కలిగిన సంస్థల్లో డిప్లమో ఇన్ ఎడ్యుకేషన్, పండిట్ ట్రైనింగ్ వంటి కోర్సులు పూర్తి చేసిన వారు మాత్రమే బిఇడి ప్రోగ్రామ్‌లో చేరేందుకు అర్హులవుతారని తెలిపారు. సర్వీసు సర్టిఫికెట్, నిరభ్యంతర ధృవీకరణ పత్రం పైన మండల విద్యాశాఖ అధికారి సంతకం కూడా తప్పని సరిగా ఉండాలని తెలిపారు.
**బిఇడి (ఎస్ఇ)లో ప్రవేశం కోసం..** .డిగ్రీ పూర్తి చేసిన ఏ అభ్యర్థి అయినా బిఇడి (స్పెషల్ ఎడ్యుకేషన్) ప్రోగ్రామ్‌లో చేరేందుకు అర్హులేనని, నిబంధనల ప్రకారం డిగ్రీ లేదా పిజీలో తగిన మార్కుల శాతం ఉంటే సరిపోతుందని వివరించారు. బిఇడి (స్పెషల్ ఎడ్యుకేషన్) ప్రోగ్రామ్ పూర్తి చేసిన అభ్యర్థులకు అనేక రకాల ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు.


మాట్లాడుతున్న డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి

**.ప్రవేశ పరీక్ష జూన్ 6న..:** దరఖాస్తు చేసిన అభ్యర్థులకు జూన్ ఆరో తేదిన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని విజయకృష్ణారెడ్డి తెలిపారు. బిఇడి ప్రవేశ పరీక్ష ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తామని, బిఇడి (స్పెషల్ ఎడ్యుకేషన్) పరీక్ష మధ్యాహ్నం 2:00 నుంచి 4:00 గంటల వరకు నిర్వహిస్తామని వివరించారు. పరీక్ష ముగిసిన వారం రోజుల్లో ఫలితాలు వెల్లడించి వెంటనే జూన్ నెలాఖరులోపు అడ్మిషన్లు పూర్తి చేస్తామని వెల్లడించారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (ఆన్‌లైన్) ఉంటుందని, ఎంపిక చేసిన పట్టణాల్లో పరీక్ష కేంద్రాలు ఉంటాయని, అభ్యర్థుల సంఖ్యను బట్టి పరీక్ష కేంద్రాల్లో మార్పులు ఉండవచ్చని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాలు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. హాల్‌టికెట్లను పరీక్షకు నాలుగు రోజులు ముందుగా యూనివర్సిటీ పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణకై ఉద్యమిద్దాం
## - మే 3న జాతీయ రహదారిపై రాస్తారోకో - ఎఐటియుసి, సిఐటియు



విశాఖ ఉక్కును ప్రభుత్వ సంస్థ గానే ఉంచాలని ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని కలిసి కోరుతున్న ఉద్యమకారులు

అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో
విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని ఎఐటి యుసి జిల్లాప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి ప్రధాన కార్యా లయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమైన చర్య అని ఘ్యాటుగా వ్యాఖ్యానించారు. 3 లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను నమ్ముకుని1 లక్షల మంది ఉద్యోగులు ప్రత్యక్షంగా పరోక్షం గా ఆధారపడి బతుకుతున్నారని గుర్తు చేశారు. లక్ష కుటుంబాలను ఆదరి స్తున్న పరిశ్రమను అమ్మివేయడానికి ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. కేంద్రంలో ఆర్ఎస్ఎస్ విధానాలను అనుసరించి బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తోందని ఏకరువు పెట్టారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమాలు, రాస్తారోకో లకు వామపక్ష పార్టీలు ఇప్పటికే మద్దతు తెలిపాయని ఇతర పార్టీలను సైతం విశాఖ ఉకు ఉక ఉద్యమంలో భాగస్వామ్యం చేయడానికి సిపిఐ, సిపిఎం కార్మిక సంఘాల నాయకత్వంలో అన్ని పార్టీల నేతలను కలిశామన్నారు. ఈ నేపథ్యంలో నగర శివార్లలోని తపోవనం సర్కిల్ జాతీయ రహదారిపై బుధవారం జరగబోయే రాస్తారోకోలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, నాయకులు నరసింహారెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9, 10న స్త్రీ విముక్తి సంఘటన మహా సభలు


పోస్టర్లను విడుదల చేస్తున్న మహిళలు

అనంతపురం న్యూటౌన్, మే 2 ప్రభాతవార్త
మహిళలపై సాగుతున్న శ్రమ దోపిడి, పితృస్వామిక పీడన, అణచివేతలకు వ్యతిరేకంగా స్త్రీ విముక్తి సంఘటన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నిరంతరాయంగా కృషి చేస్తున్నది. రోజురోజుకి మహిళలపై పెరుగుతున్న లైంగిక దాడులు, సంక్షుభిత వాతావరణం మధ్య స్త్రీ విముక్తి సంఘటన మహా సభలు మే 9, 10 తేదీల్లో అనంతపురంలోని జిఆర్.ఫంక్షన్ హాల్‌లో జరగనున్నాయి. సన్నాహక కృషిలో భాగంగా మహాసభలు విజయవంతం కావడానికి పట్టణంలోని ప్రజలందరూ సహకరించాలని కోరుతూ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన అధ్యక్షులు డా.సి.విజయ, ప్రధాన కార్యదర్శి, ఎం.లక్ష్మి, ఉపాధ్యక్షులు ఎస్.లలితకుమారి, కోశాధికారి పి.కొండమ్మ, కార్యవర్గ సభ్యులు, కె.అజిత, అనంతపురం జిల్లా నాయకులు మల్లీశ్వరి, ప్రమీల, రాధ, శ్రీలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## 7, 44వ డివిజన్‌లలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి
### - పాల్గొన్న టీడీపీ శ్రేణులు


రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

అనంతపురం అర్బన్, మే 2 ప్రభాతవార్త
నగరంలో 7, 44 డివిజన్లలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్ర మం నిర్వహించారు. మంగళవా రం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఒక్క ఛాన్స్ అని నమ్మి మోసపోయామని, పలువురు మహిళలు వాపోయారు. వచ్చే ఎన్నికల్లో బుద్ది చెబుతామన్నారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ.. నగరంలో గత ప్రభుత్వంలో మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి చేసిన అభివృద్ధి గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, అభివృద్దికి పట్టం కట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవల మురళీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాస్ టిడిపి నగర అధ్యక్షులు మారుతి కుమార్, ఉపాధ్యక్షులు నాగరాజు అధికార ప్రతినిధులు సరిపూటి రమణ నారాయణ స్వామి యాదవ్ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి మైనార్టీ నాయకురాలు హసీనా బేగం, మైనార్టీ నేతలు జయం బాషా, పూల బాషా గోపాల్‌గౌడ్, సున్నం శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ కమ్యునిటీ హాల్ మంజూరు చేయండి
### - ఎమ్మెల్యే అనంతను కోరిన సంఘం నేతలు


ఎమ్మెల్యే అనంతకు వినతిపత్రం అందిస్తున్న నాయీ బ్రాహ్మణులు

అనంతపురం సిటీ, మే 2 ప్రభాతవార్త
నగరంలోని నాయీబ్రాహ్మణుల సౌకర్యం కోసం కమ్యునిటీ హాల్ నిర్మాణానికి స్థలాన్ని మం జూరు చేయాలని నాయీ బ్రాహ్మణసంఘం నేతలు అర్బన్ ఎమ్మె ల్యే అనంత వెంకటరామి రెడ్డిని కోరారు. ఎమ్మెల్యేను కలిసి సం ఘం నేతలు నగరంలోని మంగళవారి కాలనీలో గతంలో ఎంపిగా అనంత వెంకటరామిరెడ్డి ఉన్న సమ యం లో కమ్యునిటీ హాల్ నిర్మించారని, అయతే భవనాన్ని సచివాలయం కోసం వినియోగిస్తున్నారన్నారు. దీంతో కమ్యునిటీ హాల్ లేక ఇబ్బందులు పడుతు న్నామని ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించి భవనాన్ని నిర్మించే దిశగా సహకరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. తప్పకుండా న్యాయం చేస్తానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, నాయీబ్రాహ్మణ సంఘం నేతలు నరసింహులు, రామకృష్ణ, శ్రీనివాసులు, నాగేంద్ర, సూరి, రాము తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పన్ను ఎగవేతదారుల సమస్యలు లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోండి



మాట్లాడుతున్న డిఎల్ఎస్ఎ కార్యదర్శి దీనాబాబు

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 2 ప్రభాతవార్త
ఈ నెల 13వతేదీన నిర్వ హించ బోయే జాతీయ లోక్ అదాలత్‌లో అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలోని పంచాయతీల్లో వున్న పన్ను ఎగవేతదా రుల సమస్యలను పరిష్కరిం చుకోవాల ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి దీనాబాబు అధికా రులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రెండు జిల్లాల పంచాయతీ అధికారులు, కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించి జాతీయ లోక్‌అదాలత్ లో పరిష్కరించుకోవాల్సిన సమస్యల గురించి వారికి అవగాహన కల్పించారు.

## సూర్యనారాయణరెడ్డి మృతి తీరని లోటు
### మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి


భౌతికకాయాని ఆసుపత్రిలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

అనంతపురం రూరల్, మే 02 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు గువ్వల సూర్యనారా యణరెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్ని రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గువ్వల సూర్యనారాయణరెడ్డి మం గళవారం ఉదయం ఆత్మహ త్యకు పాల్పడ్డాడి మృతి చెందారు. గువ్వల సూర్యనారాయణరెడ్డి మృతి చెందిన విషయంను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే తో పుదుర్తి ప్రకాష్‌రెడ్డి,బోనగిరి వరప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ అంజినేయులు యా దవ్,మాజీ ఎంపిటిసి రమణారెడ్డి ,వై.రామ కృష్ణరెడ్డి,కురుకుంట మాజీ ఎంపి టిసి కిరణ్‌కుమార్‌రెడ్డి,కొడిమి గ్రామ అధ్యక్షులు రామాంజనరెడ్డి,గ్రామ వైకాపా నాయకులతో కలిసి పార్థివదేహాని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీ లించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దు వైకాపా పార్టీ,తోపుదుర్తి కుటుంబం మీకు అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు.

## కరువు భత్యం విడుదల చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

అనంతపురం న్యూటౌన్, మే 2 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుకు కరువు భత్యం , డిఎ ఉత్తర్వులు విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌సిపి టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు రాష్ట్రప్రధాన కార్యదర్శి కె.ఓబులపతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హెచ్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి వి.రాజమోహన్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.వి.రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా ప్రసాద్‌రెడ్డి, సురేష్‌కుమార్, వైఎస్ఆర్‌సిపి కడప జిల్లా అధ్యక్షులు ఇసి.విశ్వనాథ్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌చౌదరి, అనంతపురం జిల్లా అధ్యక్షులు గంగాధర్‌రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు భాస్కరరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీరాంజినేయులు తదితరులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధ్యాయ బదిలీల కోడ్‌పై రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల ఫోరంతో చర్చించాలి
### - ఫోర్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, మే 2 ప్రభాతవార్త
ఉపాధ్యాయ బదిలీల కోడ్‌పై రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాల ఫోరం (ఫోర్టో)తో చర్చించాలని ఫోర్టో రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ సామల సింహాచలం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జూమ్ ఆన్‌లైన్ ద్వారా ఫోర్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు ఇతర ప్రధాన విద్యా రంగ సమస్యలను చర్చించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఫోర్టో సభ్య సంఘాల నాయకులు బృందావన డొలై (ఒడియా టీచర్స్ అసోషియేషన్) బలివాడ ధనుంజయరావు (పిఎస్ హెచ్‌ఎం అసోషియేషన్) మాగంటి శ్రీనివాసరావు (ఎన్టీఏ) సోమరౌతు శ్రీనివాసరావు (పిఎంటిఎఫ్), భౌరోతు రాజేశ్వరరావు (ఎస్టీటిఎఫ్), బోనెల రమేష్ (ఏపి ఎస్సీ, ఎస్టీ యూఎస్), డి.విజయలక్ష్మి (సావిత్రాబాయ్‌పూలే), దొడ్డి ఉమా మహేశ్వరరావు, పిసిని వసంతరావు, గొర్లె త్రినాథరావు (ఎస్ఎల్‌టిఏ), ఈరాలప్ప (కన్నడ టీచర్స్ అసోషియేషన్) తదితరులు పాల్గొన్నారు.

## నరసనయకుంటలో ఘనంగా మారెమ్మ జాతర


కార్యకర్తలతో కలసి వెలుతున్న తోపుదుర్తి చంద్ర శేఖర్‌రెడ్డి

అనంతపురం రూరల్, మే 2ప్రభాతవార్త:
అనంతపురం రూరల్ మండలం నరస నయకుంటలోని లంబాడిస్,సుగాలి కులస్థులు నూతనంగా మారెమ్మ గుడి నిర్మిం చుకుని మంగళవారం మారెమ్మకు యాటలు కోటీ ఘనంగా మారెమ్మ జాతర నిర్వహించారు.గ్రామంలోని వైఎస్సాఆర్‌సిపి ఎస్టీ సెల్ నాయకుడు రమావత్ పరమేష్ నాయక్,ఎంపిటిసి భర్త శంకర్ నాయక్ రాప్తాడు నియోజకవర్గ సీనియర్ నాయ కుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిని, రూరల్ మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులను ఆహ్వానించడంతో మారెమ్మ జాతరకు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి,బిసి నాయకుడు ధనుంజయ యాదవ్,మండల కన్వీనర్ పవన్, ఎంపిపి భర్త గుజ్జల ఈశ్వరయ్య, నాయకులు,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హజరైయి మారెమ్మకు ప్రత్యేక పూజలు నిర్వ హించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## అనంత పార్లమెంట్ సెల్ మైనార్టీ అధికార ప్రతినిధిగా మహబూబ్ బాషా


మహబూబ్ బాషా

అనంతపురం అర్బన్, మే 2 ప్రభాతవార్త
అనంతపురం పార్లమెంట్ సెల్ మైనార్టీ అధికార ప్రతినిధిగా నగరానికి చెందిన మహబూబ్ బాషాను నియమించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మహబూబ్ బాషాను అభినందించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ.. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో మైనార్టీల అభివృద్దికి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మైనార్టీలు అండగా ఉండాలని పేర్కొన్నారు.

## సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో గంగ పుష్కరాల్లో నారాయణసేవ


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 2 ప్రభాతవార్త
గంగ పుష్కరాల సందర్భంగా సాయిట్రస్ట్, అరుణాచలంకు చెందిన శివమణికంఠ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో గంగ పుష్కరాలకు విచ్చేసిన భక్తులు, సాధువులకు అన్నప్రసాద వితరణ (నారాయణసేవ) కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 11 రోజుల పాటు హరి ద్వార్‌లో హరికపుడి గంగ మహాసభ, గంగనది వద్ద గల ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రెండు ప్రదేశాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, ఈ గంగ పుష్కరాల సందర్భంగా సాయిట్రస్ట్ ద్వారా అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నామని, ఈ గంగ పుష్కరాల సందర్భంగా సాయి ట్రస్ట్ ద్వారా అంతిమసంస్కారాలు నిర్వహించినటువంటి 1526 మంది ఆత్మబంధువులకు రేపు నారాయణబలి, అంత్యేస్థిహోమం, పిండప్రదాన కార్యక్రమం, బ్రాహ్మణులకు దానాలు నిర్వహిస్తామని సాయిట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మౌనయోగి శిష్యులు శివరుద్రస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్, శివమణికంఠ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రుద్రాక్షస్వామి, శ్రీశైలం మౌనయోగి శిష్యులు శివరుద్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అనంతసాగరం చెరువు సుందరీకరణ ప్రతిపాదనలు సమర్పించండి

## - మన బడి నాడు - నేడుకు సంబంధించిన పనులను జూన్ 10వతేదీలోగా పూర్తి చేయాలి - జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మే 2 ప్రభాతవార్త

జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. మంగళవారం హెచ్ ఎన్ఎస్ఎస్, హెచ్ఎల్‌సి, మైనర్ ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఏపిఎంఎస్ఐడిసి ఎస్ఇలతో వారి శాఖలల్లో జరుగుతున్న పనులు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారి శాఖల్లో చేపడుతున్న పనుల ప్రగతి గురించి వివరించారు. మైనర్ ఇరిగేషన్‌శాఖ పనులపై సమీక్షిస్తూ, మైనర్ రిపేర్లకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఇందులో అత్యవసరమైన పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపితే ఉన్నతాధికారులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడి అనంతసాగరం చెరువు సుందరీకరణ పనులు చేపడతామని వారు ముందుకు వచ్చారని, అందుకు సంబందించి మీ ఉన్నతాధికారులతో మాట్లాడాలన్నారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం నుండి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు.

వానలు వస్తే సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు సిద్ధంగా వుండాలన్నారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ప్రగతి పనుల సమీక్షలో భాగంగా గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, పాలశీతల కేంద్రాలు, గ్రంథాలయాల భవనాల నిర్మాణాల పురోగతి వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ముఖ్య మంత్రిచే గుర్తింపు పొందిన పనులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. తదుపరి మన బడి నాడు - నేడు పనులపై పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించిన 9 మండలాలపై సమీక్షా పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ మన బడి నాడు - నేడుకు సంబంధించిన 5 ప్రాధాన్యత పనులను జూన్ 10వతేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పనుల యొక్క నాణ్యతలో ఎక్కడ లోపాలు లేకుండా చూడాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖలో జల్‌జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు అన్నియు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఏపిఎస్ఎంఐడిసి అధికారులతో మాటాడుతూ నాబార్డ్ కింద చేపట్టిన 9 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల నిర్మాణాలు ఒక ఏరియా హాస్పిటల్ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, డిఇఇలు, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, కార్యని ర్వాహక ఇంజనీర్‌లు పిఆర్ఐ, పిఐయు మరియు ఉపకార్యనిర్వాహక ఇంజ నీర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇలు, డిఇలు, మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్లు, ఏపిఎస్ ఎంఐడిసి డిఇఇలు శ్రీనివాసులనాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



హాజరైన అధికారులు

# మల్లా పల్లి హౌసింగ్ కాలనీలో త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి

## - జగనన్న హౌసింగ్ కాలనీ అబ్బిదారులతో మౌలిక వసతులపై ఆరా - పూర్తయిన పి.ఎం.ఏ.వై వైయాస్సార్ హౌసింగ్ లబ్ధిదారులు ఇంటి ముందు లోగో ప్రదర్శించాలి - హౌసింగ్ కాలనీలో పర్యటించిన రాష్ట్ర హౌసింగ్ ప్రెన్సిపల్ సెక్రెటరీ,జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

గోరంట్ల,మే 2 ,ప్రభాతవార్త: గోరంట్ల పట్టణ ప్రజలకు మల్లాపల్లి హౌసింగ్ కాలనీలో ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మంజూరు చేసిన అబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండ వారం రోజులలో త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అర్ డబ్యూఎస్ అధికారులకు అదేశించారు .హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులపై మంగళవారం హౌసింగ్ స్పెషల్ చీఎఫ్ సెక్రటరీ అజయ్ జైన్,కలెక్టర్ అరుణ్ బాబు అబ్ధిదారులతో సమస్యలను అడిగి తెలుసు ఉన్నారు.ఈ సందర్భంగా హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఇల్లు అనేది పేదవాడి కల అని,ఇళ్ల నిక్మాణంలో ఎలాంటి లోపం ఉండకూడదని సిబ్బందిని అదేశం చారు. పూర్తయిన ఇళ్లకు 15రోజుల్లోగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ట్రాన్స్‌కో అధికారులను అదేశించారు.ఈ లేఔట్ నందు 299 ఇళ్లు ఉన్నాయని తెలిపారు.76 ఇళ్లు పూర్తి కాగా రూఫ్ లెవల్ 56,ఆసి లెవల్ 18.బి ఎల్ లేవల్ 113,బిబిఎల్ 36 ఇంటి నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయని హౌసింగ్ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పెక్రటరీ మాట్లాడుతూ నవరత్నాలు పేతలందరికీ ఆళ్ల నిర్మాణాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని,లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సంద్భంగా అయన లబ్ధిదారులతో మాట్లడుతూ ఆళ్ల నిర్మాణాలకు ఎంత డబ్బు ఖర్చయింది,ప్రభుత్వం అందిచిన మొత్తంతో పాలు అదనంగా ఎంత ఖర్చు చేశారు,తదితర వివరాలు ఆరా తీశారు.పూర్తయిన పి.ఎం.ఏ.వై వైయాస్సార్ హౌసింగ్ లబ్ధిదారులు ఇంటి ముందు లోగో ప్రదర్శించాలి.నూరుల్లా, జి.దీపా, మహబూబ్ జాన్, సుశీలమ్మ, లబ్ధిదారులతో సమస్యలు అడిగి తులుసుకు న్నారు.అనంతరం రోడ్డు మార్గనా ప్రిన్సిపల్ సెక్రటరీ బెంగళూరు బయలుదేరి వేళ్లా రు.క్షేత్ర స్థాయి పర్యటన లో భాగంగా కాలనీలో లబ్ధిదా రులు త్రాగునీటి సమస్యపై ఫిర్యదు చేశారు.జిల్లా కలెక్టర్ నిధుల నుంచి నిధులు మం జూరు చేయడం జరుగుతుం దని సుమారు నాలుగు తోట్టు లకు విద్యుత్ కనెక్షన్ మరియు కరెంటు మీటర్ సౌకర్యలను ఏర్పా టు చేసుకోవాలన్నారు.అందుకు కావలసిన నీవేది కలునాకు పంపాలని వెంటనే నిధులు మంజూరు చేస్తానని అధికారుల ను అదేశించియారు.ఈ కాలనీ ప్రజలకు త్రాగునీరు మరియు ఎలాంటి ఇబ్బందులు లేకుండ చూసుకో వాలని అదికారులను అదేశిం చారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్,ఆర్డీఓ భాగ్యరేఖ,హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి,హౌసింగ్ అధికారులు, అర్‌డబ్యూ ఎస్ అధికారి అషిద్ ఖాన్,పంచాయితీ రాజ్ శాఖ ఎస్సీ గోపాల్‌రెడ్డి,ఎంపిపి ప్రమీలమూర్తి, ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా, తాహసిల్ధార్ రంగనాయ కులు,వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.



అబ్బిదారులతో సమస్యలు అడిగి తెలుసుఉంటున్న దృశ్యం

# ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

## ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి. గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్,మే 02 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ ఫలాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందివడంతో ప్రభుత్వం పట్ల రాష్ట్రంలోని ప్రజలందరు సంతృప్తిగా ఉన్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సచివాలయం 3 పరిధిలోని వివిధ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ,ఎంపిటిసి కె.గాయిత్రిదేవి,యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, సర్పంచ్ తేజశ్వని ,మండల ,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాషరెడ్డి చేపట్టి కాలనీలోని ఇంటింటీకి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలను అడగడంతో వారి నుంచి విశేష స్పందన రావడం జరిగిం ది.వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు,కులాల కు,మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీకంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆద రణ వస్తుందన్నారు. ప్రజలకు ఏమి కావాల్లో ముందుగానే అంచనా వేస్తు జగనన్న వివిధ సంక్షేమ పథకాలు చేపట్టడడం జరుగుతుందన్నారు. మహిళాలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లక్షలు లబ్ధి పొందమని ఎమ్మెల్యేకు తెలిపారు. గతంలో అయితే ఏవై న పథకం అందాలంటే గ్రామా ల్లో ఉండే జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పినవారికే వచ్చేవని కాని ఇప్పుడు అలా కాదని అర్హత ఉంటే చాలు ప్రభుత్వ సంక్షేమ పథ కాలు జగనన్న అందించడం జరుగుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.జగనన్నే మళ్ళీ సిఎంగా ఉండాలని ప్రజలు కోరారు. అందుకే వచ్చే 2024 ఎన్నికల్లో జగనన్నకు మరోఅవకా శంఇ వ్వాలని ప్రజలనుఆయనకోరారు. కార్యక్రమంలో బిసినాయకుడు ధనుంజయ యాదవ్, మాజీమార్కెట్ యార్డ్‌చైర్మన్లు నాగేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, జడ్పిటిసి చంద్రకుమార్, కన్వీనర్‌పవన్ కుమార్ ,ఎంపిటిసి వడ్డేశ్రీని వాసులు, వైకాపా నాయకులు, గుజ్జలఈశ్వరయ్య, వలి,రామ స్వామి,రెడ్డప్ప,బాషా,అన్ను, సలీం, జాఫర్,అధికారులు ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, శ్రీవాసులురెడ్డి, సోమశేఖర్, నల్లప్ప, మనోజ, బాలన్న, పవన్‌పం చాయితీ కార్యదర్శి లక్ష్మినారాయణ, సచివాలయకార్యదర్శి పవన్ కుమార్, స్థానిక నాయకులు, సచివాలయసిబ్బంది, వార్డు సభ్యులు, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

గోరంట్ల,మే 2,ప్రభాతవార్త: జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే శంకరనారాయణ పేరొ కానారు.మండల పరిధిలోని పాలసముద్రం గ్రామ పంచాయితీలోని మిషన్ తాండా,పప్పన పల్లి తాండా,బుల్లలచేరువు గ్రామాలలో సర్పంచ్ గంగాప్ప,రాము,ఎంపిపి ప్రమిల మూర్తి, పంచాయితీ కన్వీనర్ గోవిందరెడ్డిల అధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ,ఎమ్మెల్సీ మంగమ్మల అధ్యక్షతన మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఇంటి ముందు మహిళలు భారి ఎత్తున డప్పులతో నృత్యం చేస్తూ మంగళహారతులతో పూల మాలలతో ఎమ్మెల్యే మాలగుండ్లను ఘనంగా సన్మానిస్తూ స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడపకు వేల్లి ప్రభుత్వం కుల మత పార్టీలకతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వివరిస్తూ,ఇంకా ఎవరికైన పథకాలు అంధలేదా ఎ కారణం చేత అందలేదో అడిగి అక్కడికి అక్కడే అధికారులతో చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను అదేశించారు.ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వపకంగా అబ్ధి చేకూర్చలన్నదే ముఖ్యమంత్రి అశయమని ,అందుకే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో అప్సన్ డాక్టర్ బాషా, మ్డల కన్వీనర్ లక్ష్మీనర సప్ప,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి ,వైస్ ఎంపిపి నాగబూషన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ నూర్ మహమ్మద్, మండల సచివాలయ కన్వీనర్ నరసిం హారెడ్డి(సమర)పాటూరి లక్ష్మిరెండ్డి,మండలంలోని సర్పం చ్‌లు, ఎంపిటిసిలు, వాలంట రీలు,వైసీపీ నాయకులు ,కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.



సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

# అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం

## - గడపగడపలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, మే 2 ప్రభాతవార్త

అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగలవారం మున్సిపరిది ,లోని రాజీవ్‌గాంధీ నగర్, బాబాకాలనీ, న్యూ అమీన్ నగర్, శ్రీరామ్ కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీలోకి ప్రవేశించగానే అక్కడి ప్రజలు పూల వర్షం కురిపిస్తూ మంగళ హారతులతో స్వాగతం పలి కారు. ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం అయ్యే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. కాలనీల్లో రూరల్ నుంచి విద్యుత్ సప్లై సరఫరా అవుతు ందోంది. మాకు మున్సిపల్ నుంచి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్పందించి విద్యుత్‌శాఖ అధికారులకు మున్సిపల్ నుంచి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశజంచారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులకు, సంక్షేమ పథకాలు అందజేస్తు న్నామన్నారు. తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా భావిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమ ంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజుమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

# గవర్నర్‌ను కలిసిన ఎంఎల్‌సి ఇక్బాల్



గవర్నర్‌కు గ్రంథం అందచేస్తున్న ఎంఎల్‌సి

హిందూపురం, మే 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్‌ను మంగళవారం ఎం ఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ విజయవాడలోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఇక్బాల్ దైవసం బంధమైన గ్రంథాన్ని గవర్నర్‌కు అందచేశారు.

# ఈ ప్రభుత్వం కంటే పాలెగాళ్ల రాజ్యమే మేలు

## - ఎమ్మెల్యేలే స్పందనకి వెళ్లి చెబుతుంటే దిక్కు లేదు - ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై చెప్పులు వేశారు - జేసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో

కళ్లు ఉండి చూడలేని ప్రభుత్వ ఇది చెవులు ఉండి వినలేని ప్రభుత్వం ఇది. వైసీపీ ప్రభుత్వం కంటే పాలెగాళ్ల రాజ్యమే మేలు. అధికారంలో ఉన్న ఎమెల్యే స్పందన కార్యక్రమానికి వెళ్లి సమస్యలు చెబుతుంటే దిక్కులేదు. ఇక ప్రజల సమస్యలకు పరిష్కారం ఎక్కడ లభిస్తుంది. అధికారులు చేస్తున్న తప్పులకు ఎమ్మెల్యేలపై చెప్పులు వేస్తున్నారు. అధికారుల అవినీతికి అంతం లేదు అని టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆక్రోశం వెల్లగక్కారు. అనంతపురం నగరంలోని లక్ష్మినగర్‌లో ఉన్న స్వగృహంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. నా ప్రజల కోసం అధికారుల కాళ్లు పట్టుకోవడానికి సిద్ధం అన్నారు. మా ప్రజలతో నేను చెప్పులు వేయించుకోను, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై చెప్పులు వేయించుకునే దుస్థితికి వచ్చాడు అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం రైతులు చేశారంటే అధికారుల తప్పిదమే. తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ హార్స్ లీ హిల్స్‌లో ఎంజాయ్ చేస్తున్నారు. అని జెసి ఆరోపించారు. రాష్ట్రంలోనే టాక్స్‌లు కట్టడంలో మొదటి స్థానంలో ఉన్న తాడిపత్రి మున్సిపాలిటీ సమస్యల రాజ్యమేలుతుంటే ఇందుకు మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందన్నారు.



జేసి ప్రభాకర్‌రెడ్డి

# అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలి

## - ఉపాధిహామి పథకంలో కూలీల సంఖ్యను పెంచండి - ఫిర్యాదులు వస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకోండి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, మే 2 ప్రభాతవార్త

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డిఆర్‌డిఎ డ్వామా అధికారులతో వారి శాఖల పురోగతిపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలని, అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటి వారిని బై అన్యువల్ కింద మంజూరు చేసే పెన్షన్ల జాబితాలో చేర్చాలన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధిలో భాగంగా స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులను విక్రయించడానికి ఫ్లిప్కార్ట్, అమెజాన్ వంటి సంస్థలతో టైఅప్ చేయాలని ఆదేశించారు. ఉపాధి హామి పథకంలో భాగంగా రోజువారి కూలీల సంఖ్య ను పెంచాలని డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డిని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో డిఆర్‌డిఎ డ్వామా ఏపిడిలు, ఇతర అధికారులు పాల్గొ న్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

# వైభవంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహోత్సవాలు

## - ఆమిద్యాల నుండి పెన్నహోబిళం శ్రీవారి ఉత్సవమూర్తులు - ఘనంగా కలశస్థాపన మహోత్సవం, స్వామివారికి ప్రత్యేక పూజలు

ఉరవకొండ, మే 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్స వాలు శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి మంగళవారం శ్రీమద్ వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని శ్రీ పెన్నహోబులేసుని ఆల యంలో భద్రపరిచిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనారసింహుని ఉత్స వ మూర్తులకు సాయంత్రం విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో కొలువుదీర్చిన అనంతరం ఆ గ్రామస్థులు వెంటరాగా మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ భారీ ఊరేగింపుగా పెన్నహోబి ళంలోని ప్రధాన ఆలయానికి చేర్చారు. ఇక్కడ ఉత్స వమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉదయం స్వాస్తివాచకం, రక్షాబంధనం, మత్స్యగ్రహణం, కలశస్థాపన మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వ హించి స్వామివారి మూల విరాట్‌కు కొండ క్రిం దగల శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవా ర్లకు ప్రత్యేక పూజలు ని ర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆల య కార్యని ర్వహణ అధికారి కె.వి జ య్‌కుమార్, అర్చకులు ఎ.ఎన్. ద్వారకా నాధా చార్య లు, యం.బా లాజీ, గుండు రావుస్వామి, వాసు స్వామి, ఆయన సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



ఉత్సవ విగ్రహాలవద్ద ఆలయ ఈఓ కె.విజయ్‌కుమార్, అర్చకులు ఏ.ఎన్.ద్వారకనాధాచార్యులు, సిబ్బంది

# సప్లిమెంటరీ ఫలితాల్లో జిల్లాను టాప్‌లో నిలపాలి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, మే 02, ప్రభాతవార్త

రానున్న సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే జిల్లాను టాప్‌లో ఉంచాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టప్ పి.అరుణ్‌బాబు జిల్లా ఇంటర్మీడియట్ స్థాయి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తీర్ణత తగ్గడానికి గల కారణాలను, రానున్న సప్లిమెంటరీ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధనకు చేపట్టాల్సి న కార్యాచరణ ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ఫలితాల్లో తక్కువ ఉత్తీర్ణత శాతాన్ని చవిచూసిన జిల్లా సప్లిమెంటరీ ఫలితా ల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. రానున్న పరీక్షల్లో ఈ నష్టాన్ని పూడ్చేందుకు అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, ప్రత్యేక ప్రణాళికలు రూపొందిం చాలని, మే నెల3 నుండి పరీక్షల వరకు విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణా తరగతులను ఇప్పించి పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి మీనాక్షి, ఆర్ఐఓ సురేష్ బాబు, డివిఇఓ రఘునాథ్‌రెడ్డి, మహాత్మాజ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలు, మరియు కళాశాలలు, శ్రీసత్యసాయి జిఆల్ల కన్వీనర్ పి.ప్రసాద్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల అధికారి మోహన్ రామ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

# కొత్త అక్రిడేషన్ల మంజూరులో ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించాలి

## - కలెక్టర్‌కు కోరిన ఏపియుడబ్ల్యూజే నేతలు

అనంతపురం, మే 2 ప్రభాతవార్త బ్యూరో

కొత్త అక్రిడేషన్ల మంజూరులో ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇవాళ ఏపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో కలెక్టర్ గౌతమి నికలిసిన జర్నలిస్టులు,కొత్త అక్రిడేషన్ల ప్రక్రియలో అనంతపురం, సత్యసాయి జిల్లాల వేరు, వేరు కమిటీల ఏర్పడ్డాయి, ఎక్కడికి అక్కడ అక్రిడేషన్ల మంజూరు చేయడం జరుగుతోంది. కొత్తగా ఏర్పడ్డ జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, కెమెరామెన్లు, వీడియో గ్రాఫర్లు, సబ్ ఎడిటర్లుగా గతంలో మాదిరే ఉమ్మడి జిల్లాకు సంబంధించిన వారే కొనసాగుతున్నారు. కొత్త అక్రిడేషన్ల మంజూరులో పైన తెలిపిన వారికి ఉమ్మడి జిల్లాలో చెల్లే విధంగా అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. కొత్త అక్రిడేషన్ల పంపిణీ చేసేవరకు పాత అక్రిడేషన్‌లను రెన్యూవల్ చేయానలి కోరారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ నిబంధనలను సడలించి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్, సభ్యులు చౌడప్ప, చలపతి, బ్యూరో ఇన్‌చార్జిలు భోగేశ్వర్‌రెడ్డి, అక్బర్, శ్రీనివాసులు, నరేష్, ఎస్.రమేష్, రామాం జినేయులు, ప్రతిమ, కుమారస్వామి, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.



: కలెక్టర్‌ను కోరుతున్న ఏపియుడబ్ల్యూజే నేతలు

# జెఎన్‌టియు అభివృద్ధిలో పూర్వపు విద్యార్థుల సహకారం అమోఘం

## - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్



జేఎన్‌టియు విసికి రూ.10 లక్షలు డిడి అందిస్తున్న పూర్వపు విద్యార్థి

అనంతపురం సిటీ, మే 2 ప్రభాతవార్త

జెఎన్‌టియు అభివృద్ధిలో పూర్వపు విద్యార్థుల సహకారం అమోఘమని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. ప్లాటినం, జూబ్లి హాస్టల్ భవననిర్మాణానికి జెఎన్‌టియు పూర్వపు విద్యార్థి (ట్రాన్స్‌కో రిటైర్డ్ డిఈ) పరందామయ్య రూ.10 లక్షలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. జెఎన్‌టియులో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరారన్నారు. తాము చదివిన కళాశాలలను అభివృద్ధి చేసేందుకు పూర్వపు విద్యార్థులు చేస్తున్న సేవలు అమరువలేనివన్నారు. అందరి సహకారంతో జెఎన్‌టియులో విద్యార్థులకు మరిన్న సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ సుజాత తదితరులు పాల్గొన్నారు.


## హిందూపురం పురపాలక సంఘం

## “ఇ” ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం. 91-112/HDP/GGMP/15FC/2023-24/TO Dt:01-05-2023

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
|---|---|---|
| 1. గడప గడప | 21 నెం | రూ॥ 230.60 లక్షలు |
| 2. 15వ ఆర్థిక సంఘం నిధులు | 1 నెం | రూ॥ 20.23 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యులు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 02-05-2023 ఉ॥ 11.00 గం॥లకు

ఆన్‌లైన్‌లో షెడ్యులు డౌన్‌లోడింగ్ చివరి తేది : 05-05-2023 సా॥ 04.00 గం॥లకు

బిడ్ తెరిచే తేది : 05-05-2023 సా॥ 04.30 గం॥లకు

టెండరు నోటీసు నెం. 1-90/HDP/GENRL/2023-24/TO Dt:01-05-2023

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
|---|---|---|
| 1. సాధారణ నిధులు | 90 నెం | రూ॥ 841.55 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యులు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 02-05-2023 ఉ॥ 11.00 గం॥లకు

ఆన్‌లైన్‌లో షెడ్యులు డౌన్‌లోడింగ్ చివరి తేది : 16-05-2023 సా॥ 04.00 గం॥లకు

బిడ్ తెరిచే తేది : 16-05-2023 సా॥ 04.30 గం॥లకు

గమనిక: ఎగ్జిక్యూటివ్ అథారిటి వారి ఆదేశాల ప్రకారం ఏవేని మార్పులు చేసిన “ఇ”ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో తెలుసుకోగలరు. తదుపరి వివరములకు “ఇ”ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా : కమిషనరు, హిందూపురం పురపాలక సంఘం, ఫోన్ నెం : 9849908158

సం /- కమిషనరు హిందూపురం పురపాలక సంఘం.